క్లుప్తంగా

ఏక మొత్తంలో పన్ను చెల్లిస్తే రాయితీ

శ్రీకాళహస్తి: మున్సిపల్ పరిధిలో భవన యజమానులు 2024–25 మొదటి, రెండవ అర్ధ సంవత్సరం ఆస్తి పన్ను ఏక మొత్తంలో చెల్లించి 5శాతం రాయితీ పొందవచ్చని కమిషనర్ రమేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి పన్ను, ఖాళీ జాగా పన్నులను ఈనెల 30వ తేదీ లోపు ఏకమొత్తంలో చెల్లించే వారికే రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఇందుకోసం మున్సిపల్ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలస్యంగా చెల్లిస్తే 2 శాతం వడ్డీ పడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

టీడీపీ అనుచిత వ్యాఖ్యలపై నిరసన



రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

ఏర్పేడు: టీడీపీ అండ్ కో చేస్తున్న వ్యాఖ్యలను నిరసిస్తూ మండలంలోని వికృతమాల సచివాలయ పరిధిలోని ఏడుగురు వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. మల్లికార్జున్, కవిత, సుగుణ, పద్మ, దేవిక, పూజ, ఝాన్సీ స్వచ్ఛందంగా తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ వలంటీర్ల సేవలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు మనస్తాపం చెంది రాజీనామా చేసినట్లు వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి పనిచేస్తామని చెప్పారు.

నాగలాపురం పాఠశాల తనిఖీ



మాట్లాడుతున్న డీవైఈఓ

నాగలాపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పుత్తూరు డీవైఈఓ ప్రభాకర్ రాజు శనివారం తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో నాడు నేడు పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఎంఈఓ ఎ.బాబయ్య, డి.జనార్దనరాజు, హెచ్‌ఎం కస్తూరయ్య, పీఈటీ బాబు, సీఆర్‌పీ శివయ్య పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న వైద్య బృందం

నారాయణవనం: వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్యసూత్రాలను పాటించాలని వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు. వడదెబ్బపై అవగాహనా కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో ఎరికంబట్టు పంచాయతీ పరిధిలో వ్యవసాయ కూలీలకు, మహిళలకు సమావేశాన్ని నిర్వహించి సూచనలు చేశారు. వైద్యులు రాగసుధ ప్రజలకు ఎండ తీవ్రతపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇంటి వద్దకే అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ కూలీలకు, మహిళలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఎంఎల్‌హెచ్‌టీ తేజశ్వరి, ఏఎన్‌ఎం లత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి గుంతలతో భూగర్భ జలాల పెంపు



కూలీలతో మాట్లాడుతున్న పీడీ శ్రీనివాసప్రసాద్

ఏర్పేడు: ఉపాధిహామీ పథకంలో రైతుల పొలాల్లో ఫారమ్ ఫాండ్స్(నీటిగుంతలు) ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని కందాడులో ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీల మస్టర్‌ను తనిఖీ చేశారు. సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో రోజుకు రూ.272 వేతనం ప్రభుత్వం చెల్లించేదని, ఈనెల ఒకటి నుంచి ఉపాధిహామీ పనులకు ప్రభుత్వం రోజు వేతనాన్ని రూ.300 పెంచినట్లు వివరించారు. పనుల్లో కొలతలను బట్టి వేతనం వస్తుందన్నారు. ఎండతీవ్రత పెరుగుతుండడంతో ఉదయం, సాయంత్రం పనులు చేసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో కూలీలకు నీరు, నీడ, ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ప్రతి పంచాయతీలో రోజూ వంద మంది కూలీలతో పనులు చేయాలని సూచించారు. ఏపీవో దేవరి, సీడీ సీఎల్‌ఆర్సీ చంద్రశేఖర్ రాజు, జేఈ బాలాజీ రావు, సాంకేతిక సహాయకుడు పట్టాభిరెడ్డి, క్షేత్ర సహాయకుడు మునెయ్య పాల్గొన్నారు.



స్వర్ణముఖి పొంగిందా: బియ్యపు మధుసూదన్‌రెడ్డి నామినేషన్‌కు తరలివచ్చిన అశేష జనం





ఉరకలేసిన ఉత్సాహం

అభిమాన నేత నామినేషన్ వేసిన వేళ ఉరకలేసే ఉత్సాహంతో జనం వెంట సాగింది. విజయ భరోసా కల్పిస్తూ అడుగులు కలిపింది. వేలాదిగా తరలివచ్చిన పార్టీశ్రేణులతో జనసంద్రమైన వీధులు..మద్దతు పలుకుతూ పెద్ద సంఖ్యలో బారులు తీరిన ప్రజలు.. మార్మోగిన జై జగన్..జై మదన్న నినాదాల నడుమ బియ్యపు మధుసూదన్‌రెడ్డి నామినేషన్ శనివారం అట్టహాసంగా జరిగింది. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని.. నిత్యం అందుబాటులో ఉండే మీ సేవకుడికి మరోసారి మద్దతు పలికి శ్రీకాళహస్తి సమస్యలపై గళం విప్పేందుకు మరోసారి అసెంబ్లీకి పంపించాలని బియ్యపు మధుసూదన్‌రెడ్డి కోరారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా తన వెంట నడిచిన వేలాది మంది ప్రజల అభిమానం ఎప్పటికీ మరచిపోనని తెలిపారు.

- బియ్యపు మధుసూదన్‌రెడ్డి నామినేషన్‌కు తరలివచ్చిన జనం
- శ్రీకాళహస్తిలో ఉత్సవ వాతావరణం
- దారి పొడవునా గజమాలలతో జన నీరాజనం
- మార్మోగిన జైజగన్.. జైమదన్న నినాదాలు

శ్రీకాళహస్తి : ఎన్నికల సమయంలోనే వచ్చే నాయకుడు కావాలా... ఎపుడు మీతో ఉంటూ మీకు సేవ చేసే మధుసూదన్‌రెడ్డి కావాలా అని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. నామినేషన్



నామినేషన్ వేసేందుకు స్కూటర్‌పై..

అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ తాను ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉన్నానని, టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి గోవా, హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకుని శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే కావాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక చిన్న దెబ్బతగిలితే 40 కిలోమీటర్ల దూరంలో తిరుపతికి వెళ్లాలంటే ఎంతో బాధగా ఉంటుందని తెలిపారు. అలాంటిది అందుబాటులోని సుధీర్‌రెడ్డికి ఓటు వేస్తే బూడిదలో పోసిన పన్నీరు అవుతుందన్నారు. తాను శ్రీకాళహస్తిలో ఇల్లు నిర్మించుకుని స్థిరనివాసం ఉంటున్నానని, 30 ఏళ్ల పాలించిన బొజ్జల కుటుంబానికి హైదరాబాద్‌లో ప్యాలెస్‌లు, గోవాలో గెస్ట్ హౌస్‌లు ఉన్నాయని, వారు ఎప్పటికైనా గోవా, హైదరాబాద్‌లోనే సెటిల్ అవుతారనేందుకు ఇదే తార్కాణమన్నారు. 46 డిగ్రీల ఎండలో కాళ్లు కాలుతుంటే 40వేలమంది జనం తన కోసం శ్రీకాళహస్తికి వచ్చారన్నారు. వారు తనపై చూపిన అభిమానం ఎప్పటికీ మరచిపోలేనన్నారు. ఐదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఇక్కడే ప్రజలకు అందుబాటులో ఉంటూ బొజ్జల కుటుంబ పాలనలో 30 ఏళ్లలో లేని అభివృద్ధిని చేసి చూపించానని తెలిపారు. ఎంపీ గురుమూర్తికి, ఎమ్మెల్యేగా తనకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. తామిద్దరం జోడెడ్లులాగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తామన్నారు.



రెండో సెట్ నామినేషన్ దాఖలు చేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

ర్యాలీలో బియ్యపు పవిత్రారెడ్డి..

తన తండ్రి బియ్యపు మధుసూదన్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్తె, వైఎస్సార్‌సీపీ రేణిగుంట ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి మహిళలతో కలసి జనంతోపాటు నడుస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రముఖులకు కరచాలనం చేస్తూ, వారి దీవెనలను తీసుకుంటూ ఆమె ముందుకు కదిలారు. అలాగే ఎమ్మెల్యే తనయుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి యువతతో కలసి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో జై మదన్న నినాదాలు మిన్నంటాయి.

అడుగడుగునా ఆత్మీయ స్వాగతం

శ్రీరాంనగర్ కాలనీ నుంచి డప్పు నృత్యాలు, మంగళవాయిద్యాలు, కేరళ వాయిద్యాల నడుమ భారీ బాణా సంచా పేలుస్తూ అశేష జనవాహిని మధ్య పార్టీ జెండాలు రెపరెపలాడుతూ ఉత్సవాన్ని తలపించేలా ర్యాలీ ప్రారంభమైంది. బియ్యపు కృష్ణారెడ్డి మండపం వద్ద బెలూన్లతో కూడిన గజమాలను క్రేన్ సహాయంతో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి అభిమానులు వేశారు. అక్కడి నుంచి పెండ్లి మండపం వద్ద పుచ్చకాయల మాల, బేరివారి మండపం వద్ద వివిధ రకాల పండ్లుతో కూడిన గజమాలను, ఆలయ భిక్షాల గోపురం వద్ద బూడిద, దిష్టి గుమ్మడికాయల మాలలను క్రేన్ల సహాయంతో వేశారు.

కదం తొక్కిన పార్టీ శ్రేణులు

శ్రీకాళహస్తి: ప్రజాభిమానంతో శ్రీకాళహస్తి వీధులన్నీ జనసందోహం అయ్యాయి. బియ్యపు మధుసూదన్‌రెడ్డి నామినేషన్‌కు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు ఎన్నికల సమరానికి సిద్ధమంటూ తరలివచ్చారు. మధుసూదన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా నినాదాలు చేస్తూ జెండాలు పట్టుకుని 40డిగ్రీల ఎండను సైతం లెక్క చేయకుండా ఐదు కిలోమీటర్ల మేర పాదయాత్రలో మహిళలు, వృద్ధులు, నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. కృష్ణారెడ్డి మండపం వద్ద ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ సిరాజ్‌బాషా, బియ్యపు ఆకర్ష్‌రెడ్డి చిందులేశారు. ఓ అభిమాని 40 డిగ్రీ ఎండలో కూడా చెప్పులు ధరించకుండా సీఎం, ఎమ్మెల్యే ఫోటో కటౌట్ చేతబట్టి వచ్చాడు. పట్టణంలోని



ఏర్పేడు: పంగూరు నుంచి వెళుతున్న నాయకులు

35 వార్డుల నుంచి కార్యకర్తలు తరలి వచ్చారు.

అడుగడుగునా ఆత్మీయ స్వాగతం

శ్రీరాంనగర్ కాలనీ నుంచి డప్పు నృత్యాలు, మంగళవాయిద్యాలు, కేరళ వాయిద్యాల నడుమ భారీ బాణా సంచా పేలుస్తూ అశేష జనవాహిని మధ్య పార్టీ జెండాలు రెపరెపలాడుతూ ఉత్సవాన్ని తలపించేలా ర్యాలీ ప్రారంభమైంది. బియ్యపు కృష్ణారెడ్డి మండపం వద్ద బెలూన్లతో కూడిన గజమాలను క్రేన్ సహాయంతో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి అభిమానులు వేశారు. పెండ్లి మండపం వద్ద పుచ్చకాయల మాల, భేరివారి మండపం వద్ద పండ్లతో కూడిన గజమాలను, భిక్షాల గోపురం వద్ద బూడిద, దిష్టి గుమ్మడికాయల మాలలను క్రేన్ల సహాయంతో వేశారు.

రేణిగుంట నుంచి..

రేణిగుంట: శ్రీకాళహస్తి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి నామినేషన్‌కు మండలం నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్దసంఖ్యలో శ్రీకాళహస్తికి వెళ్లారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జువ్వల దయాకర్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు ఆధ్వర్యంలో జనం తరలివెళ్లారు. అత్తూరు నుంచి సర్పంచ్ ప్రసాద్ ఆధ్వర్యంలో, గాజులమండ్యంలో సర్పంచ్ గంగారి రమేష్, జువ్వల దయాకర్‌రెడ్డి, పన్నీరుకాల్వ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ జువ్వల ధనంజయరెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తికి వెళ్లారు. పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం, మైనార్టీ సెల్ నాయకులు రసూల్, ఖదీర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. వెంకటాపురంలో పేరూరు మునిరెడ్డి ఆధ్వర్యంలో, తూకివాకంలో సర్పంచ్ మునిశేఖర్‌రెడ్డి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి 101 కొబ్బరికాయలు కొట్టి మళ్లీ మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించాలని వేడుకున్నారు. తారకరామానగర్ నుంచి మన్యం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో యువత, మహిళలు ర్యాలీకి వెళ్లారు.

ఏర్పేడు నుంచి..

ఏర్పేడు: వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు శ్రీనివాసులు, జనార్దన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.

దిష్టితీసి..దీవెనలందించి

శ్రీకాళహస్తి: ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నామినేషన్ల ఘట్టం అట్టహాసంగా సాగింది. బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి వైఎస్సార్‌సీపీ తరపున రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. శనివారం ఉదయం స్వగృహం నుంచి బయలుదేరిన వారు మొదట అర్ధనారీశ్వరస్వామిని దర్శించుకున్నారు. అక్కడే గోపూజ చేశారు. తర్వాత అక్కడి నుంచి కన్నలి వద్ద గల వీరభద్రస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం కొత్తపేట శీతాలాంబ అమ్మవారిని దర్శించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయానికి చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అక్కడి నుంచి విజయగణపతి ఆలయానికి చేరుకుని ర్యాలీగా నాలుగు మాడవీధుల గుండా భిక్షాల గోపురం వద్దకు చేరారు. కృష్ణారెడ్డి మండపం వద్ద పార్టీ జెండాలతో కూడిన, బంతులతో కూడిన మాలను క్రేన్ ద్వారా వేసి స్వాగతించారు. పెండ్లి మండపం వద్ద పుచ్చకాయల మాల, భేరివారి మండపం వద్ద పండ్ల మాల, భిక్షాలగోపురం వద్ద 21 గుమ్మడికాయల మాలతో దిష్టి తీసి వేద విద్యార్థులతో ఆశీర్వచనాలు అందించారు.

అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా..



ఐదేళ్లుగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజలందరికీ అందుబాటులో ఉన్నారని ఎంపీ గురుమూర్తి తెలిపారు. జగనన్న సహకారంతో రూ.60కోట్లతో రోడ్లు, రూ.400కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారని అన్నారు. సొంతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం తపన పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా ఆయనకు ఒక ఓటు, ఎంపీగా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

విజయోత్సవ ర్యాలీని తలపిస్తోంది



ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నామినేషన్ ర్యాలీకి తరలివచ్చిన అశేష జనాన్ని చూస్తుంటే విజయోత్సవ ర్యాలీగా కనిపిస్తోందని తెలిపారు. జగనన్న సంక్షేమ కార్యక్రమాలు, బియ్యపు మధుసూదన్‌రెడ్డి సేవాకార్యక్రమాలు ఇంత ప్రజల అభిమానన్ని పొందేటట్లు చేశాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 30 ఏళ్లలో ఎప్పుడూ జరగని అభివృద్ధి ఈ ఐదేళ్లలో చేసి చూపించారన్నారు. ప్రాణాలను ఫణంగా పెట్టి కరోనా కష్టకాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ రూ. కోట్ల సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

శ్రీకాళహస్తిలో మూడు నామినేషన్లు

శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శ్రీకాళహస్తి అసెంబ్లీ స్థానానికి శనివారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. వైఎస్సార్ సీపీ తరపున బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి రెండు నామినేషన్ సెట్లను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోతుగుంట రాజేష్‌నాయుడు నామినేషన్ దాఖలు చేశారు. శనివారం నాటికి మొత్తం 9 నామినేషన్లు దాఖలు అయినట్లు ఆర్డీవో రవిశంకర్‌రెడ్డికి రవిశంకర్‌రెడ్డి తెలిపారు.

సత్యవేడులో ఒకటి..

సత్యవేడు: నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మూడవ రోజు అసెంబ్లీ స్థానానికి ఒక నామినేషన్ దాఖలైనట్లు రిటర్నింగ్ ఆఫీసర్ నరసింహులు తెలిపారు. తెలుగు దేశం పార్టీ తరపున హెచ్.హేమలత



శ్రీకాళహస్తిలో నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్‌నాయుడు

నామినేషన్ దాఖలు చేశారు. సత్యవేడు రాంనగర్ కాలనీలోని 3–52డోర్ నంబరులో నివాసం ఉన్నట్లు ఆమె నామినేషన్‌లో వివరించారు. సత్యవేడుకు చెందిన చలపతి ప్రపోజల్ చేశారు.

నేత్రపర్వం..రథోత్సవం

నారాయణవనం: మండలంలోని సముదాయంలో టీటీడీ అనుబంధ శ్రీమరగదవల్లీ సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి ఉత్సవర్లు రథోత్సవంలో భక్తుల నుంచి హారతులు అందుకున్నారు. ఆలయానికి రథం లేనందున సర్వభూపాల వాహనంలో ఉత్సవర్లకు రథోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించి ధూప, దీప, నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం ఉత్సవమూర్తులు సుందరంగా అలంకరించుకుని సర్వభూపాల వాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో విహరిస్తూ హారతులను అందుకున్నారు. ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆర్జితం అధికారి భరత్, అర్చకులు రమేష్ గురుకళ్, గౌతం గురుకళ్ పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం మరగదవల్లీ, అగస్త్యేశ్వరస్వామికి ఆర్జిత కల్యాణం, రాత్రి అశ్వవాహనంలో ఉత్సవర్ల ఊరేగింపు నిర్వహించనున్నారు. ఆర్జిత కల్యాణోత్సవానికి రూ.500 చెల్లించి దంపతులు పాల్గొని ఆలయ అధికారి నాగరాజు తెలిపారు.



రథోత్సవంలో అగస్త్యేశ్వరస్వామి

ఘనంగా కుంభాభిషేకం ప్రారంభం

పిచ్చాటూరు: మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో శనివారం సాయంత్రం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ కుంభాభిషేకం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ కుంభాభిషేకంలో తొలిరోజు శనివారం సాయంత్రం 6 గంటలకు గణపతి పూజ, వాస్తుపూజ, వాస్తుశాంతి, అంకురార్పణం, ప్రవేశ బలి నిర్వహించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు గోపూజ, రక్షాబంధనం, కలశ స్థాపన, మూలమంత్ర హోమం, మంత్ర పుష్పం జరగనుంది. కుంభాభిషేక ఏర్పాట్లను గోవర్ధనగిరి చారిటబుల్ ట్రస్టు సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.



ఆలయంలో కుంభాభిషేక పూజలు

పరిశోధనలతోనే గుర్తింపు



సావనీర్‌ను విడుదల చేస్తున్న అశోకరాజు

నారాయణవనం: సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు నిరంతర పరిశోధనతోనే గుర్తింపును పొందుతారని సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ అశోకరాజు పేర్కొన్నారు. శనివారం కళాశాల ఆడిటోరియంలో జరిగిన సిద్ధార్థ క్వెస్ట్–2024 సదస్సును జ్యోతి ప్రజ్వలతో ఆయన ప్రారంభించి, సావనీర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ దేశసేవ చేయడంలో యువ ఇంజినీర్లు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ సాంకేతిక సదస్సులతో కొత్త ఆలోచనలకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు. వివిధ కళాశాలల నుంచి 250 మంది విద్యార్థులు తమ వ్యాసాలను సమర్పించారు. వీరిలో 206 వ్యాసాలకు గుర్తింపు లభించింది. ప్రిన్సిపాళ్లు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి. జనార్దనరాజు, వివిద శాఖల హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

శ్రీకాళహస్తి: వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆర్టీసీ గ్యారేజీలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో డెమో నిర్వహించారు. ఆర్టీసీ డీఎం రాజవర్ధన్‌రెడ్డి, అగ్నిమాపక అధికారి నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాగునీటిపై ప్రత్యేక దృష్టి

సత్యవేడు: వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచులు, ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఎంపీపీ వి.ప్రతిమ కోరారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ ఆర్థిక సంఘం నిధులు నీటి వసతుల కల్పనకు వినియోగించాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యురాలు పి.విజయలక్ష్మి, ఎంపీడీఓ చంద్రశేఖర్ , ఈఓపీఆర్డీ ముని రవికుమార్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



బైక్ ర్యాలీలో నూకతోటి రాజేష్

- నూకతోటి రాజేష్
- అడుగడుగునా నూకతోటికి బ్రహ్మరథం

బుచ్చినాయుడుకండ్రిగ: అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించిన సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని సత్యవేడు నియోజక అభ్యర్థి నూకతోటి రాజేష్ అభ్యర్థించారు. ఆయన శనివారం మండలంలోని జీఎస్‌కండ్రిగ, ఆర్ అనంతాపురం, చిన్నయిగుంట, వీయస్‌పురం, పెద్దపాలేడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు అడుగడుగునా హారతులు పడుతూ, పూలవర్షం కురిపిస్తూ ప్రజలు స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయన ఇంటింటికీ వెళ్లి నవరత్నాల కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే వ్యక్తి సీఎం జగనన్న అన్నారు. చంద్రబాబు మాటలు నమ్మితే నట్టేట మునిగినట్టేనన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి అడుగు ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగిందని, ఇలాంటి సంక్షేమ పాలన మళ్లీ కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ప్రజలందరూ ఆశీర్వదించాలని తెలిపారు. మీకు సేవ చేసేందుకే వచ్చానని, తనను, తిరుపతి పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీడీపీకి మేనిఫెస్టోను అమలు చేసిన చేసిన చరిత్ర ఎప్పుడు లేదని, అధికారం కోసం చెప్పడం తర్వాత మోసం చేయడం టీడీపీ నేత చంద్రబాబు నైజమని విమర్శించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలోనే ఉంటానని తెలిపారు.



ఆర్ అనంతాపురంలో ఓటు అభ్యర్థిస్తున్న రాజేష్

భారీ బైక్ ర్యాలీ..

పదవ మైలు గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీ యూత్ నేత జ్ఞానకుమార్ ఆధ్వర్యంలో యువత భారీ సంఖ్యలో బైక్‌ర్యాలీ చేస్తూ నూకతోటి రాజేష్‌తో ప్రచారంలో పాల్గొన్నారు. అదే విధంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గెలవాలని జీఎస్‌కండ్రిగలోని అంజనేయస్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలను కొట్టారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్, సింగిల్ విండో చైర్మన్ హరనాథరెడ్డి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు జొన్నల గోపాల్‌రెడ్డి, మణినాయుడు, గురునాథం, సాయినాయుడు, సురుటుపల్లి దేవస్థానం సభ్యుడు అజయ్‌కుమార్‌రెడ్డి, నేతలు అరణి సుధాకర్‌రెడ్డి, మునిరెడ్డి, మాధవీలత, ఎంపీటీసీ సభ్యుడు బత్తలపుట్టయ్య, మండల జేసీఎస్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకటేష్, సిద్ధమ్మ, నేతలు గురవయ్య, కోటేశ్వరరావు, నిరంజన్‌రెడ్డి, కిరణ్‌యాదవ్, ప్రసాద్‌పాల్, ప్రసాద్ పాల్గొన్నారు.